ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 25 మే, 2025 | పేజీలు : 08

# అంతర్వాహిని పుష్కరాలకు తరలిన ప్రజలు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** కాళేశ్వరంలోని సరస్వతి అంతర్వాహిని పుష్కరాలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని ఘన్‌శ్యామ్ దాస్‌నగర్, కన్నాల, బామ్లానాయక్‌తండా, రాణాపూర్ గ్రామాల నుంచి ప్రజలు తరలివెళ్లారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో పెద్దపల్లి డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో పుష్కరాలకు ప్రజలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్యకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయి..!



వరుస వర్షాలతో తడుస్తున్న ధాన్యం
సర్కారు నిర్లక్ష్యంతో రైతన్న ఆగమాగం
వరుణుడి ప్రతాపంతో ఆందోళనలో అన్నదాత

**ప్రజాపక్షం/గంగాధర:** వరుసగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయ్యిందని, కేంద్రం వద్ద ధాన్యం తడిసి వడ్లు మొలకొలొస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. గంగాధర మండలంలోని కోట్ల నరసింహుల పల్లెలలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల సజావుగా సాగడం లేదని, సర్కారు నిర్లక్ష్యంతో కొనుగోళ్ల నత్తనడక సాగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు పోసి నెలన్నర దాటిందని, ఇప్పటివరకు ఇంకా కొనుగోళ్ల పూర్తి కాలేదని, ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వరుసగా వారం రోజులుగా వానలు దంచికొడుతుండడంతో ధాన్యం కుప్పలు తడిసి వడ్లు మొలకెత్తుతున్నాయి. వడ్లను కాపాడుకునేందుకు కర్షకులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. మరోవైపు హమాలీల సమస్య సైతం వేదిస్తోంది. ప్రభుత్వం, అధికారుల హడావుడే తప్ప ఆచరణలో కనిపించడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోళ్ల వేగవంతంగా చేపట్టాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### సర్కారే ఆదుకోవాలి

**తోట మల్లయ్య,**
**రైతు, కోట్ల నరసింహులపల్లి**



వారం రోజుల నుంచి వాన పడుతుంది. వానకు వడ్లన్నీ తడిసినై. తడిసి మొలకలొచ్చినయ్, ధాన్యాన్ని కాపాడుకునేందుకు అరిగోస పడుతున్నం, మొలకెత్తిన ధాన్యాన్ని సర్కారే కొని రైతును ఆదుకోవాలని.

### పట్టించుకునే వారే లేరు

**రవి, యువరైతు, కోట్ల నరసింహులపల్లి**



ధాన్యం కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకువచ్చి నెలరోజులు గడుస్తున్నా పట్టించుకొనే నాధుడే లేడు. ధాన్యం తెచ్చినప్పటి నుంచి వర్షాలు పడుతున్నాయి. గత వారం రోజులుగా వరుసగా ప్రతి రోజు వర్షం పడుతుండడంత తడిసిన ధాన్యం ఎండబెట్టడం మళ్లీ కుప్ప నూర్చడానికే సరిపోతుంది. అధికారులు స్పందించి కొనుగోళ్ల వేగవంతం చేయాలి.

### తెలంగాణ ఉద్యమ గాయని

# నట్టల స్వప్న ఆత్మహత్య

కళాకారుల దుస్థితిపై జన్నారంలో ఆవేదన



**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ ఉద్యమంలో తమ గళంతో ప్రజలను ఉత్తేజపరిచిన కళాకారులు నేడు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని మంచిర్యాల కళాకారుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం జన్నారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పాలమూరు కళాకారిణి నట్టల స్వప్నకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇంచార్జి లింగంపల్లి రాజలింగం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో పోరాడిన కళాకారులు నేడు ఇలాంటి దయనీయ స్థితిలో ఉండటం దురదృష్టకరమన్నారు. నట్టల స్వప్న మరణం కళాకారుల కష్టాలకు నిదర్శనమని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి పది జిల్లాల కళాకారులు తమ కళతో ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల పోరాటాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆకుల నరేష్, గూడ రాజేందర్, కొండుకూరి ప్రభుదాస్, ఆవునూరి సత్యం, ప్రశాంత్ తదితరులు స్వప్నకు నివాళులర్పించారు. కళాకారుల ఆత్మహత్యలు ఆగాలంటే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ‘ఖని’లో బెల్ట్‌షాపుల దర్జా.. కల్తీ మద్యం!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలో కోడి కూయక ముందే తలుపులు తెరిచి మద్యం ప్రియులను బెల్ట్‌షాపులు ఆహ్వానిస్తున్నాయని, అర్ధరాత్రి దాటాక 2 గంటల వరకు ప్రతి గల్లీలో పుట్టగొడుగులా వెలిసిన బెల్ట్‌షాపులు కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నాయని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అండదండలతో అమాయక ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. బెల్ట్ షాపులపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదన్నారు. బెల్ట్ షాపులు మూసి వేయకుంటే సాధారణ ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతారన్నారు. అబ్కారీ శాఖ అధికారులకు, బెల్ట్‌షాపుల నిర్వాహకులకు మధ్య ఒప్పందాలు జరగడం వల్లనే యదేచ్ఛగా కల్తీ మద్యం విక్రయాలు జరుగుతన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు.

# జూదరులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

తొమ్మిది మంది అరెస్ట్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** గన్నేరువరం పోలీస్‌స్టేషన పరిధిలోని పారువెళ్ల గ్రామంలో మూడు ముక్కల పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరారయ్యారు. వారి వద్ద నుంచి రూ.25470 నగదుతో పాటు పేకాట ఆడేందుకు ఉపయోగించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది పారువెళ్ల గ్రామ శివారులోని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మూడు ముక్కల పేకాట స్థావరంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూదరులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడగా మరో ముగ్గురు పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో అక్కడి నుంచి పారిపోయారు. పట్టుబడిన వారి నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, పేకాట సామాగ్రిని తదుపరి చర్యల నిమిత్తం గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

# గ్రామపాలన అధికారుల రాతపరీక్షకు ఏర్పాట్లు పూర్తి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామ పాలన అధికారుల రాతపరీక్షను ప్రశాంత వాతావరణంలో పకడ్బంధీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కొనసాగనున్న రాత పరీక్షకు జిల్లాలో 331 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. గ్రామపాలన అధికారుల రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల విషయమై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీఓ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు కమీషనర్ దృష్టికి తెచ్చారు. 331 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో గదిలో 32 మంది అభ్యర్థుల చొప్పున మొత్తం 11 గదులలో పరీక్ష నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ తగిన పోలీసు బందోబస్తుకు ఆదేశించామన్నారు. అదేవిధంగా ఎఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని పరీక్ష సమయానికనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు చేశామన్నారు. నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ ప్రశ్నపత్రాల బండిల్స్ తెరిచేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్ష సామాగ్రిని



సకాలంలో కేంద్రానిక చేరవేస్తూ పరీక్ష ముగిసిన మీదట సీల్ చేసిన ఆన్సర్ షీట్ బండిళ్లను మూల్యాంకనం కేంద్రానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, సరిపడా ఫర్నిచర అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఇన్విజిలేటర్లతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామన్నారు. దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాసేందుకు సహకరించే స్క్రైబ్‌లు పదవ తరగతి లోపు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, జీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్, తహసీల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.



## రాజన్న సేవలో కరీంనగర్ ఎసిపి

ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామివారిని శనివారం కరీంనగర్ ఏసి పి వెంకటస్వామి కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. స్వామివా రి దర్శనం అనంతరం అర్చకులు ఆయనకు వేదో క్త ఆశీర్వాదము, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నేడు

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియోజవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఉదయం 1030 గంటలకు గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సొసైటీ ఛైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు,మాజీ కోఆప్షన్ సభ్యులు, అన్ని డివిజన్, గ్రామాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, పట్టణాలు, మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, టీబీజీకెఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## బయోమైనింగ్‌తో ఎరువుల తయారీ..

ప్రజా పక్షం / మెట్ పల్లి : పట్టణ చివారులో ఉన్న డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయోమైనింగ్ చేసి దానితో ఎరువులు తయరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వారి వెంట డిఈ నాగేశ్వరరావు , ఏఈ తిరుపతి , సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్ , బయోమైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి నాయకున్ని సన్మానించిన బిజెపి నాయకులు

ప్రజాపక్షం / ముస్తాబాద్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు వెంకన్నను శుక్రవారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చికోడు గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు రాజు యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు గూడ బాలేశ్వర్ రెడ్డి, కొండాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు గంధం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా 'తిరంగాయాత్ర'




ప్రజాపక్షం/చొప్పదండి:ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో బిజెపి పిలుపు మేరకు శనివారం చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో తిరంగాయాత్రను చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తిరంగాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండాలు చేతబూని యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం యొక్క ధైర్యానికి, వారి తిరుగులేని శక్తికి , అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. 140 కోట్ల భారతీయులకు గర్వకారణమని, సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, వారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందన్నారు. దాయాది దేశానికి, ఉగ్రవాదులకు ఇది తాత్కాలిక విరామ గర్జన కాదని, వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే ప్రళయ గర్జన లాంటిదన్నారు. భారత సైనికులు తమ ఉగ్ర రూపంతో పాకిస్తాన్ ముష్కరుల గుండెల్లో భీభత్సాన్ని సృష్టించిందన్నారు. పిరికిపంద శత్రువులు సరిహద్దులు దాటి చేసిన దుర్మార్గానికి ప్రతిగా మన జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉగ్రవాదుల గుండెల్లో భీకరమైన ప్రకంపనలు సృష్టించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొడిగె శోభక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి వైద రామానుజం, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్, మండల అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, మొగిలి మహేష్, నాయకులు మంచికట్ల మల్లేష్, బత్తిని ప్రశాంత్, పట్టణంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు తదితరులున్నారు.

# తిరంగా యాత్ర విజయవంతం



ప్రజాపక్షం/మెట్‌పల్లి: భారత సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సందర్భంగా పట్టణంలోని శనివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దేశ రక్షణకు చేసిన సేవలను యావత్ దేశ ప్రజలు అభినందిస్తున్నారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల టికెట్ల ద్వారా ఆదాయం

ప్రజా పక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ దేవస్థానం లో ఈ నెల 20 నుండి 22 వరకు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మూడు రోజుల్లో అంజన్న జయంతి సందర్భంగా ఆలయానికి వివిధ టికెట్ల ద్వారా ఆదాయం సమకూరింది.లడ్డూ ప్రసాదం ద్వారా 79లక్షల 14వేల 200పులిహోర ప్రసాదం ద్వారా10లక్షల 45వేల920కేశఖండనం ద్వారా8లక్షల 51వేల450శీఘ్ర దర్శనం ద్వారా23లక్షల 4వేల 8వందల రూపాయలుదీక్షా విరమణ ల ద్వారా30లక్షల 56వేల 100 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంత రావు తెలిపారు.గత సంవత్సరం కంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. హనుమాన్ పెద్ద జయంతి అత్యంత వైభవంగా జరగడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఎస్పీ అశోక్ కుమారు,వివిధ జిల్లా స్థాయి అధికారులకు,మండల స్థాయి అధికారులకు ,బ్యాంక్ సిబ్బందికి ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా పాత్రికేయులకు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ఆలయ ఈవో శ్రీకాంత రావు తెలియ జేశారు.

# మహిళ నుంచి దోపిడీ చేసిన వ్యక్తి అరెస్ట్



ప్రజాపక్షం/కరీంనగర్: ఒంటరిగా వెళ్తున్న ఓ మహిళను అడ్డగించి చంపుతామని బెదిరిస్తూ డబ్బులు దోపిడీ చేసిన వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో వివరాలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం కమాన్‌పూర్ నుంచి బద్దిపల్లి గ్రామానికి ఒంటరిగా వెళ్తున్న ఒక మహిళను అడ్డగించిన ఒక వ్యక్తి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించడంతో భయపడి తన బ్యాగులో ఉన్న రూ.4వేలు ఇచ్చింది. చుట్టుపక్కల వారు వస్తుండడం గమనించి ఆ వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు నమోదు కాగా కేసు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో నిందితుడు బద్దిపల్లి గ్రామానికి చెందిన వాయిదా సందీప్(20) గా గుర్తించారు. శుక్రవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టగా శనివారం ఉదయం చింతకుంట చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ సాంబమూర్తి తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో మహిళను బెదిరించి రూ.4వేలు తీసుకున్నది తానేనని సందీప్ అంగీకరించారు. ఆ డబ్బులలో రూ.500 ఖర్చు చేశానని, మిగిలిన రూ.3500 తన వద్దనే ఉన్నాయని చూపించాడు. అతని బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సాంబమూర్తి పంచనామా నిర్వహించి డబ్బులను, బైక్‌ను స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం సందీప్‌ను కోర్టుకు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

## జూన్ 1న డల్లాస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

* కెటీఆర్‌ను కలిసిన కోరుకంటి చందర్



ప్రజాపక్షం/గోదావరిఖని : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కలిశారు. శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కెటీఆర్‌ను కలిసినట్లు చందర్ తెలిపారు. జూన్ 1వ తేదీన అమెరికా డల్లాస్ నగరంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో రామగుండం నియోజకవర్గంలోని ఎన్ఆర్ఐలు పాల్గొంటారని కెటీఆర్‌కు తెలిపినట్లు చందర్ చెప్పారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం



* మాజీ మంత్రి కొప్పుల

ప్రజాపక్షం / ధర్మపురి : ధాన్యం కొనుగోలులో నెలల తరబడి జాప్యం చేస్తున్నారని, వరి పంట కోసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి మండలం జైన, దొంతాపూర్ మగ్గిడి గ్రామాల్లో ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్పా ఎక్కడా సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు. ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్దైయి మొలక వచ్చి రైతులు తీవ్ర నష్టం ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. మరోవైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు అలాగే ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇంకా వర్షాలు కురుస్తే అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కాంటా వేసేటప్పుడే ఆరు కిలోలు కట్ చేస్తున్నారు, ఇప్పుడు ధాన్యం తడిసిన తరువాత మళ్ళీ మిల్లర్ ఒరల్ గా క్వింటాలు పై మళ్ళీ కట్ చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో తడిసిన ధాన్యాన్ని కొని రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతున్నారు కానీ చేతల్లో కనిపించడం లేదన్నారు. అనంతరం సివిల్ సప్లై డియం, డిసిఓ అధికారులతో ఫోన్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జైన దొంతాపూర్, మగ్గిడి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి మాట్లాడారు. జైన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంకా 2600 బస్తాల ధాన్యం తూకం వేసి ఉందని వాటిని త్వరితగతిన లారీలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బస్తాలను రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** అకాల వర్షాలు కురుస్తున్నందున అన్ని గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల ప్యాక్స్ ఛైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్, బసంత్‌నగర్ ఎస్.ఐ. స్వామితో కలిసి ఆయన పరిశీలించారు. కేంద్రంలో తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేయాలన్నారు. కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని అత్యవసరంగా తరలించాలన్నారు. హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వంశీ, సంజయ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## తరగతి గదుల్ని ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తాము పని చేస్తున్న పాఠశాలల్లోని తరగతి గదుల్ని రంగు రంగుల బొమ్మలు, అక్షరాలు, పదాలు వివిధ విషయాలతో ఆకర్షనీయంగా తయారు చేసుకోవాలని, దీంతో పిల్లల అభ్యసనం సులభతరమవుతుందని జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఈఓ సిరిమల్ల మహేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల అయిదో రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధించిన పలు విషయాలను నమోదు చేసుకున్నారు.అనంతరం డీఆర్పీ ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ అమలు విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, అందువల్ల 2025 2026 విద్యా సంవత్సరంలో ఎఫ్ఎల్ఎన్ లో పెద్దపల్లి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఈర్ల సమ్మయ్య కోరారు. తర్వాత ఎంఈఓ సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తాము నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పగడ్బందీగా అమలు చేయాలని, ఈ సారి ఎఫ్ఎల్ఎన్ లో మండలాన్ని జిల్లాలోనే అగ్రభాగాన నిలపాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను గణనీయంగా పెంచాలని, వారికి ఆసక్తి కలిగించే విధంగా వివిధ రకాల వినూత్న బోధనాభ్యసన ప్రక్రియలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ మహేష్ ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు గుంటి వేణుగోపాల్, కుసుమ దేవేందర్, పి.సదయ్య, కోయల్కర్ స్వప్న, గుండా మల్లికార్జున్, అంబాల భానుచందర్, బండారి కుమార్, బి.రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతన్నపై విత్తన పిడుగు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రైతు ప్రభుత్వమని చెప్పుకొంటున్న కాంగ్రెస్ రైతులను అదును చూసి దెబ్బకొడుతున్నది.ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న రైతులకు లబ్ధి చేసింది ఏమీ లేదని ఇప్పటికే పథకాల అమలులో అనేక కొర్రీలు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా జీలుగా ,జనుము విత్తన ధరలు పెంచి మరో పిడుగు వేసిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలంధర్ అన్నారు .ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఏకంగా రెండింతలు ధర పెంచేసి రైతులపై మోయలేని భారం వేసిందని, రైతులు ఏటా భూమి సారవంతానికి ,పంట దిగుబడి కోసం పొలాల్లో జీలుగా విత్తనాలను చల్లుకొని ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్ని ఎరువుగా మార్చి నేలను సాగు కోసం సిద్ధం చేసుకుంటారని అన్నారు .కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 30 కిలోల జీలుగా బస్తా కేవలం రూ.1124 ,జనుము 40 కిలోల బస్తా రూ.1300 కే ,అందించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీలుగు బస్తా 4275 లకు పెంచి సబ్సిడీపై రూ .2,137 కు ,జనము రూ.5020 కి పెంచి సబ్సిడీపై రూ.2510 లకు,అందిస్తూ రైతులపై ఆర్థిక భారం మోపుతున్నదని, అరుగాలం కష్టపడే రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపే చూస్తున్నది .ఇప్పటికే సాగును భారంగా మార్చిన ప్రభుత్వం జిలుగు విత్తన ధరలు పెంచి వారిపై ఆర్థికంగా కుంగదీస్తున్నది .30 కిలోల బస్తా ధర సుమారు రెండింతలు పెంచడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు .కేవలం ఏడాదిన్నర కాలంలోనే భారీగా ధరలు పెంచడంపై రైతులు మండిపడుతున్నారు.గత ఏడాది మాదిరిగానే 30 కిలోల వస్తాను పాత ధరకే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు . అన్నదాతను ఆదుకుంటామని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జీలుగు విత్తనాల ధరను తగ్గించాలని కోరారు .రైతులు అరుగాలం ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యం తీరా చేతికి అందేలోగా గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్దైందని ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

* సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, గీతా నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, కలెక్టరేట్ ఏ ఓ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరం పేరుతో బిజెపి, బిఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర




* చట్టానికి ఎవరు చుట్టాలు కాదు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఉత్తరం పేరుతో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ కు నోటీసులు ఎలా ఇస్తారని ఇంగిత జ్ఞానాన్ని కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చట్టానికి ఎవరు చుట్టాలు కాదని అన్నారు. కెసిఆర్ అవినీతి చేయలేదని ప్రజలు నమ్మితే మళ్ళీ అధికారం కట్టబెట్టేవాళ్లు కదా అన్నారు. ఇంకా అధికార మదంతోనే ఉన్నారని మండిపడ్డారు. తెలంగాణ సస్యశ్యామల అయ్యిందని హరీష్ రావు మాట్లాడడం హాస్య స్పదంగా ఉందన్నారు.కుటుంబ రాజకీయాలు చేస్తూ నాటకాలు ఆడుతున్నారన్నారు. ఒక్క చుక్క లేని కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ప్రాజెక్టులకు నీళ్లు ఎలా అందాయో చెప్పాలన్నారు. వరద నీటితోనే ప్రాజెక్టులను నింపామన్నారు. రజతోత్సవ సభ జరిగిన మూడు నెలల తరువాత కవిత లేఖ రాజడం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్ళే బాంబులు పెట్టి పేల్చి ఉండవచ్చని కేటీఆర్ మాట్లాడుతున్నాడని అప్పుడు ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉందో ఆత్మ విమర్శన చేసుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి బయటపడుతుంటే పునాదులు కదులుతున్నాయి అన్నారు. బీజేపీ బిఆర్ఎస్ ఎప్పటికీ రెండు ఒకటేనని గల్లీలో కుస్తీ పడుతూ ఢిల్లీలో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేసింది కాబట్టే ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, ఆకునూరి బాలరాజు, కమలాకర్ రావు, ఎల్లే లక్ష్మి నారాయణ, కల్లూరి చందన, మడుపు శ్రీదేవి, ఆడేపు చంద్రకళ, వైద్య శివప్రసాద్, బైరి ప్రభాకర్, వెంగళ లక్ష్మి నరసయ్య భాను, రాగుల జగన్ పాల్గొన్నారు.

## మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం చెందిన గూడ శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి దంపతుల కుమార్తె అయిన స్నేహలత(16) ఇటీవల పదవ తరగతి పూర్తి చేసి పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలకు హాజరైంది. అయితే ఫలితాలలో తక్కువ ర్యాంకు రావడంతో తీవ్రంగా మనస్తాపానికి గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్నేహలత గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన నిశాంత్ రెడ్డి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ చెందిన ముద్దం సాయికుమార్ సోదరి సరిత దేవేందర్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి .మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ ,మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ లు కాసారపు అరవింద్ గౌడ్ ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,కందుకూరి వెంకటరెడ్డి ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అశోధ అజయ్ ,గడప రవి పాల్గొన్నారు .

## ఎస్సైకి సన్మానం




**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇటీవల ఉత్తమ ఎస్‌హెచ్ఓ గా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సన్మానం పొందిన ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కొక్కు పురుషోత్తం, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, సుగుణాకర్ రావు, సోమా ప్రభాకర్, ఆనంద్, వెంకట్, వల్గొట్ నరేష్, జనార్దన్, రమేష్, పురుషోత్తం, రాజారెడ్డి, మారుతి, రామరాజు, ముత్తన్న, రామానుజం, అశోక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో తిరంగయాత్ర




**ప్రజాపక్షం / మల్లాపూర్ :** భారత త్రివిధ సాయుధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను దిగ్విజయంగా పూర్తి చేసి శత్రుదేశానికి చుక్కలు చూపించారని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో భరత మాత కూడలి నుండి వివిధ సాయుధ దళాలకు గౌరవాన్ని తెలిపేందుకు తిరంగా యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి లక్ష్మి, బిజెపి నాయకులు శ్రీను, మల్లేష్, నాగరాజు, వేణు, వెంకటేష్, స్వామి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# గుల్లపల్లి అభినయ ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రామడుగు:** హెల్పింగ్ హ్యాండ్స్ (ఎన్ ఆర్ఐ, యుఎస్ఏ) సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో కొక్కెరకుంట గ్రామంలో ఇంటర్మీడియట్‌లో 984 మార్కులు సాధించిన చదువుల తల్లి గుల్లపల్లి అభియనయకు ఇంజనీరింగ్ మొదటి విద్యాసంవత్సరానికి గాను రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించామని యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. అదే విధంగా ఇంజనీరింగ్ విద్యలో భాగంగా తర్వాత మూడు సంవత్సరాలకు గాను ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు మొత్తంగా నాలుగు సంవత్సరాలకు గాను 55 వేల రూపాయలు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, రిటైర్డ్ టీచర్ తౌటు కిషన్ రెడ్డి, బత్తిని అజయ్, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, ఎండి చోటే పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బషీరుద్దీన్ ను సుల్తానాబాద్ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవునూరి సతీష్ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కోసం నిరంతరం అనేకమంది కుల, ఆదాయ,ఇతరాత్ర ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాలతో పాటుతహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వాటిని సకాలంలో ఇప్పిచ్చేందుకు కృషి చేయాలని తహసిల్దార్ ను ధర్మసమాజ్ నాయకులు కోరారు. అనంతరం ధర్మసమాజ్ పార్టీ నాయకులు బాధ్యతలు స్వీకరించిన తహసిల్దారును శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏదుల్లా శంకరయ్య, మండల ఆషాడం విక్రమ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక చేయాలి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** రాజీవ్ యువ వికాసం పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని, దరఖాస్తుదారులకు ఎటువంటి షరతులు లేకుండా రాజీవ్ యువవికాసం సబ్సిడీ రుణాలను ఇవ్వాలని శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిచేకూరే విధంగా చూడాలని, ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరి ప్రమేయం లేకుండా అధికారులే పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని, ఎంపిక ప్రక్రియలో బ్యాంకర్ల జోక్యం అతిగా లేకుండా చూడాలని, అధికారులే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, సంతోష్, రమేష్, శ్రీనివాస్, రాజు, భాను, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు

# పిడుగుపాటుకు జోడెద్దులు మృతి

## ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో రైతు దేశెట్టి లక్ష్మి వీరమల్లయ్యకు చెందిన రెండు ఎడ్లు (జోడెద్దులు) శనివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. గతంలో 15 సంవత్సరాల క్రితం ఇలాగే పిడుగుపాటుకు జోడెద్దులు చనిపోయాయి. రెండు కాడెద్దులు, ఎద్దులు మృతి చెందడంతో రైతు కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ బోరున విలపించారు. ఉపాధి కోల్పోవడంతో పాటు వాటి విలువ దాదాపుగా లక్ష యాభై వేల రూపాయల వరకు నష్టం జరిగింది. ఈ విషయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా పలు అభివృద్ధి పనుల నిమిత్తం హైదరాబాదులో ఉండగా సంబంధిత రైతును ఫోన్‌లో పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గంగాధర తహసీల్దార్ అనుపమ రావు చనిపోయిన ఎద్దులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని మాజీ సర్పంచ్ జోగు లక్ష్మి రాజం(సాగర్) ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్‌పామ్‌కు ప్రాధాన్యతనివ్వాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్‌ఫామ్‌కు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆద్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై 'బంగారు రైతు' అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కెఎస్ఎల్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్‌లో వరి వేస్తే మరో సీజన్‌లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్‌ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్దాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిటిఎల్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా చెన్నమల్ల చైతన్య

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ టీచర్స్, లెక్చరర్స్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ ఉద్యమకారుడు, తెలుగు ఉపన్యాసకుడు చెన్నమల్ల చైతన్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టిటిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి రాజేశ్వర్ తెలిపారు. ఈ సంధర్భంగా కరీంనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిటిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాసం రత్నాకర్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు, యాజమాన్యాలకు నూతన జిల్లా అధ్యక్షుడు అనుసంధానంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని టీచర్స్, లెక్చరర్స్ సమస్యల సాధనకై నూతన అధ్యక్షుడు చైతన్య కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల మాసం రత్నాకర్, వంగపల్లి రాజేశ్వర్, సముద్రాల లింగారావు, ఊట్కూరి రామచంద్రారెడ్డిలతో పాటు టిటిఎల్ఎఫ్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీర్ల సతీష్, కుందేటి సత్యనారాయణ, బోడకుంటి రమేష్ పాల్గొన్నారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి



## అదనపు కలెక్టర్ డి.వేణు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేసినా అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాఘవపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# ఘనంగా పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ ఆద్వర్యంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ 59వ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్‌లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. డిసిసి జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాణి, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు బండి మల్లేశం, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గంగారపు మహేష్, ఇల్లందకుంట యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గైకోటి రాజు, దేవస్థాన ధర్మకర్తలు రాజేందర్, గోల్ కిరణ్, కాంగ్రెస్ నాయకులు కనుమల్ల రామకృష్ణ, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జమ్మికుంట:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాధాశ్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు వావిలాల కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షుడు వానరాశి జాన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంబాల రాజు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**




సిటీ కాంగ్రెస్ ఆద్వర్యంలో టిపిసిసి చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజొద్దీన్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తలెఇపారు. కాంగ్రెస్ బలోపేతానికి మహేష్‌కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్, ధన్నాసింగ్, ఉమాపతి, తోట అంజయ్య, సుదర్శన్, జీడి రమేష్, అస్తపురం రమేష్, పెద్దిగారి తిరుపతి, గడమల శ్రీనివాస్, సయ్యద్ లైక్, కమ్రుద్దీన్, బిసి సెల్ నాయకులు లింగమూర్తి, గాలి అనిల్ కుమార్, ముల్కల యోనా, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ మిరాజ్, బషీర్, భారీ, అష్రఫ్, హనీఫ్ మాసూమ్ ఖాన్, లక్కీరెడ్డి, కిరణ్ రెడ్డి, ముల్కల కవిత, మొహమ్మద్ షబానా, అస్తపురం తిరుమల, ఊరడి లత, శిల్ప తదితరులున్నారు.

## విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన రైతు నంద ముత్యం కు చెందిన ఎద్దు గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.పొలం పనుల నిమిత్తం ఎద్దును తీసుకెళ్లిన సమయంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.వర్షాకాలం రావడం వ్యవసాయ పనుల నేపథ్యంలో ఈ ఎద్దు మరణించడంతో నంద ముత్యం తీవ్ర ఆర్థిక నష్టాన్ని గురయ్యారు.మృతిచెందిన ఎద్దు విలువ సుమారు రూ.80,000 ఉంటుందని, ప్రభుత్వం అదుకోవాలని, ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, రైతుకు నష్టపరిహారం అందించాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

## నాయక పోడుసభ విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** ఆదివాసి నాయకపోడుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న లోకేశ్వరం మండల కేంద్రంలో నాయకపోడు సభ,కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని నాయక పోడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య శనివారం రోజు తెలిపారు.లోలం గ్రామంలో ఆదివాసులతో కలిసి సభ కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ సభకు జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,కూడా హాజరవుతారని భమయ్య పేర్కొన్నారు. నాయకపోడుల సమస్యల పరిష్కారం కోసం ఈ సభ ఒక వేదికగా మారుతుందని, ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లడం ద్వారా వాటి పరిష్కరానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసుల ఆత్మగౌరవాన్ని, పోరాట స్ఫూర్తిని చాటిచెబుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మాజీ సర్పంచ్ నరసయ్య,మండల అధ్యక్షడు రాజేశ్వర్,గౌరవ అధ్యక్షులు గంగాధర్,జగదీష్,రాజు,ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి మంద మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షులు వెంకగారి జాన్ సత్య,గోవిందుల మహేష్ లతో పాటు సంఘ సభ్యులు లోలం గ్రామస్థులను ఆహ్వానించడం జరిగింది.పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యల పరిష్కారానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నాణ్యమైన విత్తనాలే విక్రయించాలి..

**ప్రజాపక్షం/సోన్ :** మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ సోన్ ఎస్సై గోపి లు సంయుక్తంగా శనివారం తనిఖీ చేశారు.రైతులకు నాణ్యమైన విత్తనాలానే అమ్మాలని,నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు విత్తనాలను కొన్నపుడు.

తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా గ్రామాల్లో తిరుగుతూ అనుమతి లేని విత్తనాలను అమ్మితే సమాచారం తెలుపాలన్నారు.

## నవోదయ, సైనిక్ ప్రవేశ పరీక్షలో ద్రోణ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/బాన్సువాడ :** విద్యార్థులను అత్యుత్తమంగా ఉపాధ్యాయులతోపాటు విద్యార్థికి చదువుపట్ల నిబద్ధత ఏకాగ్రతతో ఉంటే ఎటువంటి లక్ష్యాలు అయినా సాధించవచ్చని ద్రోణ సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ ఆచరణలో చూపెడుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బాన్సువాడ పట్టణంలోని ద్రోణ సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ 2022 నుండి 2025 వరకు వరుసగా నాలుగేళ్ళుగా నవోదయలో జిల్లా మొదటి స్థానాన్ని సాధించి విద్యారంగంలో తమ ప్రస్థానాన్ని మరోసారి చాటి చెప్పగా, ఇటీవల ఆలిండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో ద్రోణాకు చెందిన విరించి పరమేష్ 273 మార్కులు సాధించగా, ఈశ్వర్ 257 మార్కులు, నాగులూరి రిత్విక్ 254 మార్కులు సాధించడంతో, నవోదయ అయినా సైనిక్ ప్రవేశ పరీక్షలో కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల పలువురు ద్రోణ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందిస్తున్నారు. ఇటీవల నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో కేంద్రానికి చెందిన 11 మంది విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. 2025 సంవత్సరానికి గాను జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన సాయి అనుదీప్ రెడ్డి, ద్వితీయ స్తానం అశ్విన్ గౌడ్‌లకు ద్రోణ యాజమాన్యం తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

## నర్సాపూర్ జి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :** నర్సాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎక్స్‌రే సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,స్థానికంగా ఉన్న ఈ హాస్పిటల్ ను గత ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలో మాత్రం చేపట్టలేకపోయిందని అన్నారు.కనీస వసతులు,సిబ్బంది కొరత తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీలైనంత మేరకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

### నర్సాపూర్ మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి..

నర్సాపూర్ మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం ను ఎమ్మెల్యే ఏటేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు.తడిసిన ధాన్యం ను సైతం ప్రభుత్వం కొనాలని,త్వరితగతిన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని,అధిక తూకం,రైస్ మిల్లులో కటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,రావుల రాంనాథ్,ముత్యం రెడ్డి,చంద్రకాంత్,మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్,స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అర్జున్,నాయకులు రాంశంకర్ రెడ్డి,మహిపాల్,దత్తురాం,రాజేందర్,రాజు,తో పాటు వైద్య అధికారులు రాజేందర్,ప్రమోద్‌చంద్ర రెడ్డి,తో పాటు వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం..

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా :** మండల స్థాయిలో జరుగుతున్న ఉపాధ్యాయుల చివరి రోజైన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ వనజ,అంగ్ల విసయ పరిశీలకుడు సుధాకర్ లు హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో స్నేహ భావాన్ని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు తేడాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్,విద్యార్థులకు అందిస్తున్న కంప్యూటర్ పరిజ్ఞానం ల గురించి తెలియజేస్తూ వారికి ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకాన్ని కల్పించాలని,ఉపాధ్యాయులందరూ పాఠశాలకు సమయానికి హాజరై,అంకితభావంతో పనిచేసే విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలని,నాణ్యమైన విద్యను బోధించే సామర్థ్యం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ సరైన విధంగా బోధనను అందించాలని వారి ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ,మండల రిసోర్స్ పర్సన్స్ మోహన్,గంగాధర్,చంద్రమోహన్,తేజ,సాయన్న,శివరాణి,అర్చన,మారుతి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మహేందర్ సుధాకర్ లు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలపై సమీక్ష



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉమ్మడి ఆదిలాబాద్,వరంగల్ జిల్లాల్లో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీశాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది.ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు శనివారం హైదరాబాద్ సచివాలయంలో అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ భేటీలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్కటరీ అహ్మద్ నదీమ్,పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ,నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు,సీసీఎఫ్‌లు,డీఎఫ్ఓలు,ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు పటేల్,కోవా లక్ష్మి ,పాల్వాయి హరీష్,అనిల్ జాదవ్,ఎంఎల్సీ దండే విఠల్‌లు మాట్లాడారు.అటవీ అనుమతులు ఆలస్యమవడం వల్ల అభివృద్ధి పనుల ఆలస్యం అవుతున్నాయని తెలిపారు.అధికారుల,నివేదికలు,ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రులు,సమస్యను త్వరగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించారు.

## వరి ధాన్యాన్ని తొందరగా తరలించండి..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ముధోల్ నియోజకవర్గంలోని అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని తక్షణం అధికారులు చొరవ తీసుకొని లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు.ఇలానే ఇంకా తాత్సారం చేస్తే నియోజకవర్గంలోని రైతులతో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** వృత్తి నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ చొరవతో నిరుద్యోగులకు ఉన్నతి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ నైపుణ్యం పై 30 రోజులు పాటు ఇచ్చే నైపుణ్య శిక్షణను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల జామ్ పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ బి.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు.2017 లో పదవ తరగతి పూర్తి చేసి నిరుద్యోగులుగాఉన్న 18 నుంచి 25 సంవత్సరాలు వయసు కలిగిన పూర్వ విద్యార్థులు అర్హులని తెలిపారు.ఈ నెల 30లోపు అసక్తి కలిగిన పూర్వ విద్యార్థులు వెంటనే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఈరవత్రి రాజశేఖర్



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని మగ్గిడి గ్రామ శివారు లిఫ్ట్ పక్కన గంగపుత్ర సంఘం గ్రామాభివృద్ధి సంఘం సంయుక్తంగా నిర్వహించిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఈఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం సభ్యులు సాదరంగా ఆహ్వానించి పూలమాలతో సన్మానించారు. గంగమ్మతల్లికి పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం నిండుగా వర్షాలు కురవాలని, రైతులు దండిగా పాడి పంటలు పండాలని, రైతులు పండించిన పంటలకు మంచి ధర రావాలని, వ్యవసాయ రంగం రైతులు సుఖ సంతోషాలతో ఉంటేనే దేశంలోనే కాకుండా రాష్ట్రంలో అన్ని వృత్తులు, వ్యాపార రంగాలు కళకళలాడుతాయి. ఉదయం 4 గంటల నుంచి గంగపుత్రులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గంగమ్మ తల్లి ఒడిలోనే రాత్రి 8,9 గంటల వరకు చేపల వేటకై సంవత్సర కాలంగా వారి వృత్తిలో భాగంగా గంగలోనే ఉంటారని, గంగపుత్రులపై తల్లి చల్లని చూపు ఉండాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. గంగమ్మ తల్లి నియోజకవర్గ ప్రజలు అందరిపై చల్లని చూపు ఉండాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానానికి ఈఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆర్తిక సాయం అందించారు. జాతరకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సదక్ ప్రమోద్, రాం ప్రసాద్, కొండి రాంచందర్, శ్రీకాంత్ గౌడ్, నూకల శేఖర్, గోపి, నారాగౌడ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముందస్తు సన్నాహాలు



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి ఏరియాలో జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై జనరల్ మేనేజర్ జి. దేవేందర్ రెడ్డి శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 2న ఉదయం 7:20 గంటలకు రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం సూపర్ బజార్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి రామాలయంలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తామని తెలిపారు. మందమర్రి జిఎం కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. సాయంత్రం తెలంగాణ రుచులతో కూడిన తినుబండారాల స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఐఇడి రాజన్న, డివైపిఎం ఆసిఫ్ మరియు మందమర్రి ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో కార్పొరేట్ జిఎం పర్యటన



**ప్రజాపక్షం/ మందమర్రి:** సింగరేణి సంస్థ కార్పొరేట్ జనరల్ మేనేజర్ (ఐ అండ్ పిఎం) మధుసూదన్ మందమర్రి ఏరియాలో పర్యటించి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్‌తో సమావేశమై ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. కార్పొరేట్ జిఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి మందమర్రి ఏరియాకు విచ్చేసిన మధుసూదన్‌కు జిఎం దేవేందర్‌తో పాటు ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డిజిఎం ఎఫ్ఎం డిఆర్‌విఎస్ ఆర్‌కె. ప్రసాద్, సివిల్ ఎస్ఇ. రాము, పర్చేస్ అధికారి బాబు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి కాల శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిశాయి. శిక్షణ శిబిరం ముగ్గింపు కార్యక్రమంలో మండల అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. శిక్షణలో నేర్చుకున్న చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ ను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చిన సిబ్బంది ఎంఈఓ రాజీ మంజుష అభినందించారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వామి, సీఆర్‌పీ స్వర్ణ, ఆఫీస్ సబార్డినేట్ వనజ, యోగా టీచర్ సౌమ్య, డ్రాయింగ్ టీచర్ సృజన, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ అవినాష్ బాబు, సాయిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందిండమే స్పర్శ ఫౌండేషన్ లక్ష్యం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** మారుమూల గ్రామాలనిరు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సిర్పూర్ పేపర్ మిల్లు స్పర్శ ఫౌండేషన్ లక్ష్యమని సిర్పూర్ పేపర్ మిల్లు జిఎంహెచ్‌ఆర్ఐఆర్ శ్రీమన్నారాయణ గిరి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామంలో స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ గిరి మాట్లాడుతూ పేద వారికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో సిర్పూర్ పేపర్ మిల్లు స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఉచిత శిబిరానికి విశేష స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఎస్‌పిఎం మెడికల్ ఆఫీసర్ శశిధర్ రెడ్డి, ఎస్‌పియం మిల్లు వైద్య సిబ్బంది 141 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ మేనేజర్ రేవతి, సుశీల,ఎస్‌పియం వైద్య సిబ్బంది సిస్టర్ శ్రీవాణి, రేఖ,తన్నీరు విజయ్ కుమార్, నర్సరీ డిజిఎం నార్కరే చింతగూడ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర వ్యూహం



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** బొగ్గు ఆధారిత ప్రాంతాల అభివృద్ధి ద్వారా తెలంగాణ నెట్ జీరో లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని జిఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబ్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశాన్ని స్వణితి ఇనిషియేటివ్, ఎస్‌సిసిఎల్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో బొగ్గు ఆధారిత ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కోసం జస్ట్ ట్రాన్సిషన్ కీలకమని, ప్రాంతీయ స్థాయిలో సంస్థాగత మార్పులు అవసరమని పేర్కొన్నారు. స్వణితి ఇనిషియేటివ్ ఫెలో రిషి కిషోర్, భారతదేశం నెట్ జీరో లక్ష్యాల దిశగా చేస్తున్న ప్రయాణం, బొగ్గు గనుల మూసివేతకు సంబంధించిన మార్గదర్శకాలపై ప్రసంగించారు. స్వణితి అసోసియేట్ ఫెలో దీక్షా పాండే, సాయిచంద్ర ఆర్. రాష్ట్రంలో బొగ్గు ఆధారిత ఆర్థిక వ్యవస్థపై నిర్వహించిన అధ్యయన వివరాలను సమర్పించారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధికి భాగస్వాముల మధ్య సమన్వయం పెరగాల్సిన అవసరాన్ని వివరించారు. స్వణితి రాష్ట్ర ప్రతినిధి శ్రీరామ్ కోలాసాని సమావేశ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టారు. బొగ్గు ఆధారిత ప్రాంతాల్లో జస్ట్ ట్రాన్సిషన్ అమలులో ఎదురవుతున్న సవాళ్లు, అందులో దాగి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందారం ఎస్ఓటు జిఎం శ్రీధర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఎంజిఎం ఫైనాన్స్ విభాగం, ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిజిఎం పర్సనల్ పి. అరవింద్ రావు, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, డివై సిఎంఓ డాక్టర్ పి. రమేష్ బాబు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణా రావు, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, కె. వెంకట రామారావు, కిరణ్ కుమార్, జక్కా రెడ్డి, హనుమాన్ గౌడ్, వివిధ గనుల మేనేజర్లు పాల్గొన్నారు. ఈ వెర్షన్‌లో మీ శైలి గౌరవించబడింది, కానీ భాష మరింత ఒత్తిడిలేకుండా చదవడానికి అనువుగా ఉండేలా మార్చాం. మీరు ఆమోదిస్తే ఇదే ఫైనల్ గా తీసుకోవచ్చు. లేకపోతే మరిన్ని చిట్కాలు ఇవ్వండి, తగినవిగా సవరిస్తాను.

## ఘనంగా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆర్మూర్:** తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం మగ్గిడి, ఇస్సాపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ తిరుపతి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మార చంద్రమోహన్, ఆర్మూర్ మార్కెట్ కమిటి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, ఏఎంసి వైస్ ఛైర్మన్ జీవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ మున్ను భాయ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్‌లో

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నామన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నామన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు రంజిత్, మహిపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, మండల ఉపాధ్యక్షుడు బద్దం దేవేందర్, ఫైమన్ కమిటీ సభ్యుడు గంగ నరసయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, బ్రహ్మానాయుడు, కుంట శ్రీను, సాయిరాం, నాగభూషణం, గంగారెడ్డి, రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### నందిపేట్‌లో

**ప్రజాపక్షం / నందిపేట్ :** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అందరు కార్యకర్తలు గెలుపునే లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు బలమూరి వెంకట్, ఎమ్మెల్సీ తిరుపతి, వినయ్ రెడ్డి సూచించారు. ఆదివారం నాగమంతెన కళ్యాణ మండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేశారు.

### నిజామాబాద్ లో



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. శనివారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస పార్టీ కార్యాలయంలో కేశ వేణు, తాహెర్‌బిన్ హందాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జన్మదిన వేడుకలు జరుగుతున్న సందర్భంగా నగరంలో కూడా నిర్వహించామన్నారు. బీసీ నాయకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తూనే అన్ని వర్గాలను సమానంగా చూస్తున్న నాయకుడు అన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, రాజారెడ్డి, వేణురాజ్, రత్నాకర్, జావిద్ అక్రమ్, రాంభూపాల్, దయాకర్‌గౌడ్, రామకృష్ణ, నరేందర్ గౌడ్, రేవతి, సుజాత, ఉష, విజయలక్ష్మి, విజయ, అపర్ణ, రాజేష్, గంగారెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టియుసి పోరుబాట



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** గనుల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టియుసి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమర్థవంతమైన కార్యాచరణ చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం తన నివాసంలో జరిగిన ఐఎన్‌టియుసి కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో వెంటనే పిట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. యాజమాన్యం కార్మికులు, ఉద్యోగుల బదిలీల విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, దీనికి సంబంధించిన సర్క్యులర్‌ను అమలు చేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. యూనియన్ నాయకులు, కార్మికులను బెదిరించడం ద్వారా పారిశ్రామిక సంబంధాలను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. సింగరేణి కార్మికుల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా సొంతింటి పథకం, అలవెన్సులపై పన్నులు, రూ. 25 లక్షల వడ్డీ లేని గృహ రుణాల వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా కృషి చేస్తున్నామన్నారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తులో సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఐఎన్‌టియుసి బ్రాంచ్, కేంద్ర నాయకులు ఐక్యంగా పోరాడి, యాజమాన్యం మొండి వైఖరికి తగిన బుద్ధి చెప్పి కార్మికుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగ స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 26న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎంపికైన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం 190 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో 107 మందిని ఎంపిక చేసిందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు సోమవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలనతో పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు జిల్లాలోని జనకాపూర్ రైతు వేదికలో 50 పని దినాల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత తుది పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల మార్పిడి కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** శీరాంపూర్ ఏరియాలోని ప్రగతి మైదానంలోని సిఇఆర్ క్లబ్‌లో సింగరేణి ఉద్యోగుల కోసం క్వార్టర్ల మార్పిడి (చేంజ్ ఆఫ్ క్వార్టర్) కౌన్సిలింగ్‌ను సంస్థ నిర్వహించింది. శనివారం ఏరియాలోని 339 క్వార్టర్లకు గాను 324 మంది ఉద్యోగులను కౌన్సిలింగ్‌కు పిలిచామని డీజీఎం పర్సనల్ పి. అరవింద రావు తెలిపారు. వీరిలో 48 మంది ఉద్యోగులు క్వార్టర్లను మార్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ గుండె రావు, డివై పిఎంఓలు రాజేశ్వరరావు, దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ రందీప్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ లక్కాకుల శ్రీధర్ పాల్గొన్నారు.

## దళిత రైతుల భూమి దోపిడీ..


**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి:** పారిశ్రామిక పార్క్ పేరుతో దళిత, బిసి రైతుల భూములను మంచిర్యాల ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు దోపిడీ చేస్తున్నారని మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. రైతులకు ఎకరాకు కేవలం రూ. 13.5 లక్షలు మాత్రమే చెల్లించి, వారిని బెదిరించి భూములు లాక్కుంటున్నారని, ఎంఎల్ఏ మాత్రం రూ. 200 కోట్లు సంపాదిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంచిర్యాలలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దివాకర్ రావు మాట్లాడుతూ, దళిత, బిసి రైతుల భూములను అన్యాయంగా లాక్కొని, ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు రూ. 200 కోట్లు సంపాదిస్తున్నారని, రైతులను మాత్రం రూ. 13.5 లక్షలతో మోసం చేస్తున్నారని, ఇది దారుణమని మండిపడ్డారు. రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించి పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ వారిని భయపెట్టి, బెదిరించి భూములు లాక్కుంటే, భవిష్యత్తులో బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక దళిత, బిసి సోదరులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ భూములు కొనుగోలు చేసేవారు, ప్రభుత్వానికి 30 శాతం, కాంగ్రెస్ నాయకులకు 70 శాతం చెల్లించి కొనుగోలు చేస్తున్నారని, భవిష్యత్తులో వారికి ఆ డబ్బులు తిరిగి రావని ఆయన హెచ్చరించారు. ముల్కల్ల, వేంపల్లి గ్రామాలకు చెందిన రైతులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని బాండ్ పేపర్లపై రాసిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తమను బెదిరించి భూములు తీసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, పట్టణ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్‌ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల మంజూరులో దళారులను నమ్మవద్దు




**ప్రజాపక్షం /తాండూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల మంజూరులో దళారులను నమ్మి మోసపోవద్దని తాండూర్ ఎంపిడిఓ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. మొదటి దశలో మండలానికి 495 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులకు సోమవారం నుంచి మంజూరు పత్రాలు అందిస్తామని, ఆ తర్వాత గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాస్ రుణాల ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. 7780786886 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, మోసాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన వారందరికీ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు.

## అక్రమాల కథ కంచికేనా..



**ప్రజాపక్షం / చెన్నూరు:** చెన్నూరు మండలంలో ప్రభుత్వ స్థలాలకు పట్టాలు మంజూరు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చి నెలలు గడుస్తున్నా, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. చెన్నూరు మండలం కత్తరశాల గ్రామ శివారులోని సర్వే నెం. 292/అ, 292/2, 292/3, 405/1అ, 405/1ఇ లలో ఉన్న ఏడున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కత్తరశాల గ్రామానికి చెందిన హస్తం నేత తమ కుటుంబ సభ్యుల పేరున పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, రెవెన్యూ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలకు పట్టాలు మంజూరు చేయడంలో కొందరు కీలక రెవెన్యూ అధికారుల హస్తం ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. ఒకవైపు స్థానిక ఎంఎల్ఏ బహిరంగ సభల్లో తమ పార్టీ నేతల అక్రమాలను సహించేది లేదని చెబుతున్నప్పటికీ, మరోవైపు అధికార పార్టీ నేతలకు అండగా నిలుస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కత్తరశాల గ్రామ పరిధిలో పల్లె దావఖానా, సమ్మక్క సారక్క మహిళా భవనం, ప్రభుత్వ పశువైద్యశాల వంటి అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ స్థలాలు పొందిన వారి పట్టాలు రద్దు చేసి, ఆ స్థలాలను నిలిచిపోయిన అభివృద్ధి పనుల కోసం వినియోగించాలని వారు కోరుతున్నారు.

**నోటీసులు జారీ చేశాం... తహసీల్దార్ మల్లిఖార్జున్**

ఈ విషయంపై చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్‌ను సంప్రదించగా, కత్తరశాల గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే పట్టాలు పొందిన చేతెల్లి పద్మ, సరోజ, శ్రీలతలకు నోటీసులు జారీ చేశామని, విచారణ అనంతరం తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## ఈ రోడ్డు గురించి పట్టించుకోండి...



**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని వెల్మల్ నుంచి ఆర్మూర్ వెళ్లే ఈ రోడ్డు గురించి జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని వెల్మల్ గ్రామస్తులు కోరుతున్నారు. గత సంవత్సరం రోడ్డు వెడల్పు చేసి ఎత్తు పెంచారని గ్రామస్తులు తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గుంతలమయంగా తయారైందని ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రిపేరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.రోడ్డుకు ఇరువైపులా మట్టికొట్టుకుపోవడంతో రాత్రి సమయాలలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వెంటనే రిపేరు చేయండి.. బోగ రాములు**

ఈ రోడ్డు పనులు అదికారులు వెంటనే చేపట్టాలని బోగరాములు డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయని, వర్షాల వల్ల సైడ్ బండ్ కొట్టుకుపోతుందని ఆయన ఆరోపించారు.

## అండర్ పాస్‌లో వరద నీరు.. రాకపోకలకు ఇబ్బంది

**ప్రజాపక్షం/తాండూర్:** మండలంలోని కాసిపేట రైల్వే అండర్ పాస్ వరద నీటితో నిండిపోయింది, శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి తోడు, మురుగు నీటి పైపులైన్ సమస్య కూడా కొనసాగుతుండడంతో అండర్ పాస్ చిన్న చెరువులా మారిపోయింది. అండర్ పాస్ నీటితో నిండిపోవడం వలన కాసిపేట పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొన్నది. అత్యవసర ప్రయాణాలు సైతం ఇబ్బంది కలుగుతుంది. మురుగు నీటి వ్యవస్థను సంబంధిత శాఖలు పట్టించుకోకపోవడమే ఈ సమస్యకు కారణమని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడటంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా రైల్వే, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల బకాయిలు చెల్లించాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జిల్లా ఎస్‌సి డిడికి ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల ఫీజు బకాయిలు మూడేళ్లుగా చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో టివియువి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు నేడు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు గాను ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలు ఇప్పటికే రసవత్తరంగా మారాయి. పోటీలో ఉన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అభ్యర్థులు తమ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో మొత్తం 39 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడి గెలుపు ఎవరిదో తెలియడానికి మరో 24 గంటలు వేచి చూడాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు ఎనిమిది మందితో కూడిన ప్రత్యేక కోర్ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

# నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని సిరిపెల్లి గ్రామం నుండి బంద్రేవ్ తండా వరకు ఐటిడిఏ నిధులు 75 లక్షల రూపాయలతో నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు, నాగపూర్ పిఆర్ రోడ్డు నుండి దేవితండా వరకు రూ.37 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, ముత్యం రెడ్డి, రాజేందర్ రెడ్డి, సాహెబ్ రావ్, రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు నారాయణ, విలాస్. ప్రకాష్, వీరయ్య, పోతన్న, నర్సయ్య, రాజు రెడ్డి, తిరుమల చారి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, శేఖర్ గౌడ్, వినోద్, గద్దర్, జగదీష్, చాణక్య, నవీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం,నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణచందా ,సోన్, సారంగాపూర్,దిలవార్‌పూర్,నర్సాపూర్ మండలాలకు చెందిన 158 మంది లబ్ధిదారులకు 45లక్షల41వేల రూ. సియంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న వారు



సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి,రావుల రాంనాథ్,జిల్లా,పట్టణ,మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలపై ఫిర్యాదు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కేటాయింపులో రాజకీయ నేతల జోక్యంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని, కొందరు రాజకీయ నాయకులు తమ కార్యకర్తలకు ఇండ్లను కేటాయిస్తూ అవకతకులకు పాల్పడుతున్నారని తక్షణమే విచారణ చేపట్టాలని అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ ఎర్ర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో లబ్ధిదారుల నుండి అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, లబ్ధిదారుల ఎంపికలో అనర్హతకు గురైన లబ్ధిదారుల వివరాలను, దానికి సంబంధించిన కారణాలను దర్యాప్తు చేసి సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా ఎంపీడీవోను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం యువతకు అందిస్తున్న రాజీవ్ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ తో సంబంధం లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలలో సిబిల్ స్కోర్ లేని కారణంగా దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్నారని, ఇదేమిటని ఎంపీడీవోను ప్రశ్నిస్తే మాకు ఎలాంటి ఆదేశాలు లేవని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎంపిక చేస్తున్నామని చెప్పడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువకులు రాజీవ్ వికాసం పథకానికి అనర్హులుగా మిగిలి పోతున్నారని ఇది సమంజసం కాదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎలాంటి పక్షపాతం లేకుండా రాజీవ్ వికాసం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజన్న సేవలో సినీ హీరో

**ప్రజాపక్షం/వేములవాడ:**వేములవాడ రాజన్న సేవలో సినీనటుడు చంటిగాడు మూవీ హీరో బాలఆదిత్య, యాక్టర్ కౌశిక్‌లు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని తరించారు. అనంతరం మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలి




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** శిక్షణలో నేర్చుకున్న ప్రతీ అంశాలన్ని ఉపాధ్యాయులు తప్పకుండా పాఠశాలలో అమలు చేయాలని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ అన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో ఉపాధ్యాయులకు నిర్వహించిన 5 రోజుల శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో పొందిన జ్ఞానాన్ని తరగతి గదిలో అమలు చేయాలని ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ శిక్షణలో భాగంగా జరిగిన అంశాలను సమీక్షించి, ఉపాధ్యాయుల సానుకూల స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా నూతన బోధనా పద్దతులు, విద్యార్థులలో సృజనాత్మకతను ప్రేరేపించే నైపుణ్యాలను అభ్యసించినట్లు పలువురు పాధ్యాయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడంతో పాటు సామాజిక విలువలు పెంపొందించాలని ఉపాధ్యాయులను కోరారు. 5 రోజుల శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎంపిపిఎస్ భట్టుపల్లి ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మినారాణ, జిపిఎస్ బాలికలు కాగజ్‌నగర్ కరిష్మా భాను,ఎంపిపిఎస్ చింతగూడ ఎ. శిరీశ, జిపిఎస్ నజ్రూల్‌నగర్ నెం. 9 ప్రశాంత్ కుమార్ బిశ్వాస్‌లను, జిల్లా రిసోర్స్ పర్సన్ పుల్లూరి బాలకిషన్, మండల రిసోర్స్ పర్సన్‌లను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాజకమలాకర్ రెడ్డి, జిల్లా రిసోర్స్ పర్సన్ పుల్లూరి బాలకృష్ణ, మండల రిసోర్స్ పర్సన్, మండలంలోని ఆయా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టును పునర్నిర్మాణం చేపట్టాలి

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ నాల్గవ వార్డు శ్రీరామాలయం పక్క వీధిలోని సీసీ రోడ్డు కల్వర్టును పునర్నిర్మాణం చేపట్టాలని శనివారం వార్డు సభ్యులు, కాలనీవాసులు పట్టణ మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. రామాలయం పక్క నుంచి గృహ నివాసాలకు వెళ్లే దారిలో ఉన్న రెండు కల్వర్టులు పూర్తిగా ధ్వంసం అయ్యాయయన్నారు. వాటిని తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌తో పాటు సబ్ కలెక్టర్ వికాస్ మహాతోకు కోరారు. కురుస్తున్న వర్షాలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని, డ్రైనేజీలోని మురికి నీరు ఇండ్లలోకి వస్తుందని వారు వాపోయారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గజపాక సాగర్, ఉదయ్ కిరణ్, కనయ్య లక్ష్మణ్, విజయ్, పవన్, సాయి, శివ, జాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత కెసిఆర్‌కు రాసిన లేఖను సమర్థిసున్నం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌కు రాసిన లేఖను తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు ఇందల్వాయి మండల మాజీ ఎంపీపీ బాదావత్ రమేష్‌నాయక్ అన్నారు. శనివారం నగరంలో ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషి చేస్తున్నారని, నిత్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ విషయంలో సెక్రటరేట్ వద్ద అంబేద్కర్ విగ్రహ విషయంలో బీసీ రిజర్వేషన్ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీని ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారన్నారు. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖతో మంచి విషయాలు, ముఖ్యమైన పాయింట్స్ ఉన్నాయన్నారు. అధికారం చేజారాక కేసీఆర్ చుట్టూ ఉన్న కోవర్టులను గుర్తించాలని కింది స్థాయి కార్యకర్తను కూడా గుర్తించాలని కవిత లేఖలో పేర్కొనడం మంచి విషయమన్నారు. పార్టీ పటిష్టత కోసమే కవిత లేఖ రాశారని వీటిని తమ అధినేత కేసీఆర్ గుర్తించి వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. కవితకు బీఆర్ఎస్ నాయకులందరం అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దీకొండ సుధీర్, శ్రీనివాస్‌గుప్తా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం నాయక్ పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ ఆర్టీసీ డిపో యందు నిర్వహించిన డయల్ యువర్ డి.ఎం. కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.గాంధీనగర్ కు బస్సు నడపాలని,అందకూర్ గుండా విట్టాపూర్ బస్సు కావాలి అని,బాసర కు డైరెక్ట్ బస్సు వేయాలని,గడ చందకు పాత టైమ్ లే ఉంచాలని,గుమ్మిర్యాల బస్సు ఏర్ గట్ల వరకు పొదగించాలని,ఒంగోలు బస్సును నెల్లూరు వరకు పొడిగించాలని పలువురు ప్రయణికులు కోరారు.డిపోమేనేజర్ కే.పండరి సానుకూలంగా స్పందించారు.ప్రయాణికులు కోరినట్లు బస్సు సమయాలను,బస్సుల కిలోమీటర్లు పొడిగించడం పై అధికారుల అనుమతి తీసుకొని ప్రయణికుల కోరిక మేరకు ఈ ఏర్పాట్లు చేస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్,నవీన్ కుమార్ పాల్గొన్నారు.


# రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన వారికీ రుణాలు మంజూరు చేయాలి..





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాజీవ్ యువ వికాసం పథకం లో నిజమైన అర్హులైన వారందరికీ బిసి రుణాలు మంజూరు చేయాలని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డా.ఉప్పు.కృష్ణంరాజు అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్ లు అన్నారు.శనివారం రోజు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు.ఒకటికి పది సార్లు పూర్తి స్థాయిలో పరిశీలన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని ఎ ఒక్క నిరుపేద నిరుద్యోగికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.మరో వైపు రుణాల ఎంపిక పంపిణీలో ఎక్కడ ఏ చిన్న తప్పులు జరిగిన సంబంధత అధికారుల పై కేంద్ర,రాష్ట్ర బిసి కమిషన్ వారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# సెల్ ఫోన్ ఆశ చూపించి బాలికపై అఘాయిత్యం



**ప్రజాపక్షం/మెట్ పల్లి:** సెల్ ఫోన్ చూపిస్తాని పిలిచి లైంగిక దాడికి పాల్పడినట్లు ఘటన ఆలస్యంలో వెలుగులో వచ్చింది , వివరాలు ఇలా ఉన్నాయి. మెట్ పల్లి చెందిన ఓమైనర్ బాలిక, అదే కాలనీలో కూత వేటు దూరంలో ఉంటున్న 70 సంవత్సరాల వృద్ధుడు లైంగిక దాడి చేశాడని బాలిక ఏడుచుకుంటూ వచ్చి తల్లిదండ్రులకు తెలిపింది , బాలిక తల్లిదండ్రులు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వృద్ధుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు విశ్వనీయ సమాచారం